
సూర్య 18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 27 మార్చి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 155
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. త్రయోదశి రా.9.02, శతభిషం రా.10.54 వర్జ్యం ఉ.6.43 నుంచి 8.15 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.01 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## భారత్ తరహాలో
# అమెరికా ఎన్నికలు

● అమెరికా వ్యవస్థ ప్రక్షాళన లక్ష్యంగా ట్రంప్ వేగవంత నిర్ణయాలు ● మన ఎన్నికల ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని ప్రకటన ● ఇకపై ఓటర్లు తమ అమెరికా పౌరసత్వాన్ని రుజువు గా చూపాలి ● నిజమైన విజేతను నిర్ణయించడానికి ఈ మార్పులు అత్యంత అవసరం ● ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్

వాషింగ్టన్ అగ్రరాజ్యం అధ్యక్షుడిగా పదవి చేపట్టి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా వ్యవస్థ ప్రక్షాళన లక్ష్యంగా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు చేయడానికి సిద్ధమయ్యారు.



6 లో

## కొత్త జిల్లాలపై చంద్రబాబు కీలక ఆదేశాలు

● సిబ్బంది కొరత లేకుండా చర్యలు ● టూరిజంకు ప్రాధాన్యత ● కలెక్టర్లకు స్వేచ్ఛగా విధులు నిర్వహించే విధానాలు ● జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 728 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 181 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ ● మూడున్నర శాతం నష్టపోయిన ఎన్టీపీసీ

## తప్పుదోవ పట్టించే ప్రకటనలు నియంత్రించండి



● ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి ● రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కు సుప్రీం కీలక ఆదేశాలు

వివరాలు-6లో

## ఏపీకి మూడు
# ఉపగ్రహాలు

### డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, ఐఓటీ పరికరాలు

● ఏఐతో అన్నింటినీ అనుసంధానం ● రియల్‌టైమ్‌లో ప్రతి అంశాన్ని మానిటర్ ● అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్‌లో ఏపీ నెంబర్1 ● ఇంటింటికీ ఇంటర్‌నెట్ సదుపాయం ● అయిదు దశల్లో సమస్యల పరిష్కారం ● కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు



3 లో

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణకు ఆదేశించిన హోమ్‌మంత్రి

పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రమాదావశాత్తు మృతి చెందలేదని, అనుమానాస్పదంగా చనిపోయారంటూ ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో అనిత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు. రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ మృతిపై వస్తున్న ఆరోపణలపట్ల హోంమంత్రి అనిత స్పందించారు.



2 లో

## సర్కార్ ఇఫ్తార్‌కు బాయ్ కాట్!

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఎర్రకాలువ రైతులకు
# లైన్ క్లియర్



2 లో

● ఎట్టకేలకు నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసే దిశగా అడుగులు ● త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ● కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్

## పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణంపై
# మంత్రి లోకేశ్ సంతాపం

పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ గారి హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది.



2 లో

## కొడాలి నానికి తీవ్ర అస్వస్థత
# హైదరాబాద్‌కు తరలింపు

వైసీపీ ముఖ్య నేత కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. వైసీపీ హయాంలో మంత్రిగా పని చేసిన కొడాలి నాని కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.



3 లో


## భోగాపురం విమానాశ్రయం
# 70 శాతం పూర్తి



3 లో

● ఫైవ్ స్టార్ హోటల్ నిర్మిస్తోంది ● తారకరామా ప్రాజెక్టును పూర్తి చేసి భోగాపురం నీళ్లిస్తాం ● ప్రతి పోలీసు స్టేషన్ కు ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం ● విజయనగరం జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్

## అంతా ఇంతే!



వాళ్లు ఇంకా 30 ఏళ్ల దగ్గరే ఆగిపోయారు సార్

## గత ప్రభుత్వంలో భారీగా
# మద్యం కుంభకోణం

● రూ.4 వేల కోట్లు విదేశాలకు తరలింపు ● అమిత్ షాకు ఫిర్యాదు చేసిన ఎంపీ లావు ● సీఎంతో జరిగిన భేటీలో వివరాల వెల్లడి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు భేటీ అయ్యారు. మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ తరువాత బుధవారం చంద్రబాబుతో భేటీ జరిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మద్యం కుంభకోణం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. మద్యం స్కాంపై కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. గత వైసీపి ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని ఎంపీ లావు పార్లమెంటులో చెప్పిన విషయం తెలిసిందే. రూ.4 వేల కోట్లను విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసి చర్చించారు. ఇవాళ ముఖ్యమంత్రిని కలిసి ఢిల్లీ పరిణామాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.



2 లో

## విజయవాడలో ప్రభుత్వ ఇఫ్తార్




2 లో

● ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు ● రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌కు రూ. 75 లక్షల ఖర్చు

విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన, పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు.

## రాష్ట్రాభివృద్ధికి పర్యాటకం ఒక
# గేమ్ ఛేంజర్

● ఇందులో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి ● రాజమండ్రిలో 5 వేల గదులు లభ్యత ఉండేలా హోటళ్ల నిర్మాణం చేపట్టాలి ● పామాయిల్ రంగంలో దేశంలో ఏపీనే నెంబర్ వన్ ● ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి ● గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు చేపట్టండి ● ప్రత్యేకాధికారులుగా వీరపాండ్యన్, విజయరామరాజు ● అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం




3 లో



# ఏపీలో భూగర్భఉష్ణ శక్తి ఉత్పత్తి ప్లాంట్ ప్రతిపాదనలు లేవు


● కేంద్ర మంత్రి శ్రీపాద యశో నాయక్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భఉష్ణ శక్తి ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర విద్యుత్, నూతన వునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్ వెల్లడించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పార్ల మెంటులో అడిగిన ప్రశ్నకు బుధవారం ఆయన లిఖితపూర్వక సమా. దానం ఇచ్చారు.

**భూఉష్ణ శక్తిపై పరిశోధనలు, దేశవ్యాప్త అధ్యయనం :** భారత ప్రభుత్వం వునరుత్పాదక శక్తి పరిశోధన, సాంకేతిక అభివృఎద్ధి కార్యక్రమం ద్వారా భూఉష్ణ శక్తి అభివృఎద్ధిని ప్రోత్సహిస్తోంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 381భూఉష్ణ శక్తి ప్రాంతాలపై అధ్యయనం చేసి జియో థర్మల్ అట్లాస్ ఆఫ్ ఇండియా - 2022 నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం దేశవ్యాప్తంగా 10,600 మెగావాట్ల భూగర్భఉష్ణ శక్తి ఉత్పత్తి సామర్థ్యం ఉందని అంచనా వేయబడింది. అయితే, ఈ నివేదికలో ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రత్యేక ప్రాంతాల వివరాలు లేవు. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మనుగూరు వద్ద సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ () 20 కిలోవాట్ల భూగర్భ ఉష్ణ శక్తి ప్లాంటను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ ఉష్ణ శక్తి ప్లాంట్‌కు ఎటువంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపీలో భూగర్భఉష్ణ శక్తి ప్రాజెక్టుల కోసం ఎటువంటి నిధులు కేటాయించలేదని తెలిపారు.

# కొత్త జిల్లాలపై చంద్రబాబు కీలక ఆదేశాలు

**● సిబ్బంది కొరత లేకుండా చర్యలు ● టూరిజంకు ప్రాధాన్యత ● కలెక్టర్లకు స్వేచ్ఛగా విధులు నిర్వహించే విధానాలు ● జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో భాగం గా ముఖ్యమంత్రి కొత్త జిల్లాల్లో పాలన పైన పలు సూచనలు చేసారు. కొత్త జిల్లాల్లో అధికారులకు పూర్తి స్థాయిలో ఉమ్మడి జిల్లాతో సంబంధం లేకుండా అధికారాలు కేటాయించాలని ఆదేశించారు. స్వేచ్ఛగా వారు విధులు నిర్వహించే వెసులుబాటు ఉండాలని స్పష్టం చేసారు. ఈ మేరకు సంబం ధిత ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని ఆదేశించారు. కొత్త జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త జిల్లాల్లో పాలనా వ్యవహారాల పైన కీలక ఆదేశాలు జారీ చేసారు. కలెక్టర్లు కొత్త జిల్లాల్లో స్వేచ్ఛగా విధులు నిర్వహించే వెసులుబాటు కల్పించాలని సూచించారు. ఈ మేరకు అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు పూర్తి స్థాయిలో ఆదేశాలు జారీ చేయాలని నిర్దేశించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి కొత్త జిల్లాల్లో పాలన పైన చర్చించారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. అ యిదు జోన్లలో కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృఎద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు.

పేదరిక నిర్మూలనకు సంపదను సృఎష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యత ఇస్తుందని, భౌతిక వాదమే వస్తుందని.. తాను చెప్పేది జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయ న్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్ర, జోన్-3 లో రాజధాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతవురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఇంచార్జ్ లతో కలిసి ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృఎద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృఎద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇంచార్జిగా ఉంచామని వివరించారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయ న జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృఎద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పర్యటించాలని చంద్రబాబు వెల్లడించారు.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్ :** తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ :** వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు తినిపించిన సీఎం. అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన సీఎస్ కె.విజయానంద్, మంత్రులు.

# నిడదవోలు ఎర్రకాలువ రైతులకు లైన్ క్లియర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిడదవోలు ఎర్రకాలువ ముంవు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృఎష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృఎష్టికి ఇన్ పుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ పుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృఎతజ్ఞతలు తెలియజేశారు.

# విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం వురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన, పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ ని అధికార యంత్రాంగం, అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా జిల్లా స్థాయి ఇఫ్తార్ ఏర్పాట్లు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఏర్పాట్లకు జిల్లాలకు నిధులను కేటాయించి విడుదల చేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ముస్లిం మైనార్టీల కు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.

# గత ప్రభుత్వంలో భారీగా మద్యం కుంభకోణం

**● రూ.4 వేల కోట్లు విదేశాలకు తరలింపు ● అమిత్ షాకు ఫిర్యాదు చేసిన ఎంపీ లావు ● సీఎంతో జరిగిన భేటీలో వివరాల వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ముఖమంత్రి చంద్రబాబు తో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృఎష్ణ దేవరాయలు భేటీ అయ్యారు. మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటి తరువాత బుధవారం చంద్రబాబుతో భేటీ జరిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మద్యం కుంభకోణం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. మద్యం స్కాంపై కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. గత వైసీపి ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని ఎంపీ లావు పార్లమెంటులో చెప్పిన విషయం తెలిసిందే. రూ.4 వేల కోట్లను విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసి చర్చించారు. ఇవాళ ముఖ్యమంత్రిని కలిసి ఢిల్లీ పరిణామాలను ఎంపీ లావు శ్రీకృఎష్ణదేవరాయలు వివరించారు. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణానికి ఎన్నో రెట్లు అధికంగా గత జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలో అక్రమ మద్యం వ్యాపారం జరిగిందని టీడీపీపీ నేత లావు శ్రీకృఎష్ణదేవరాయలు సోమవారం లోక్‌సభలో చేసిన తీవ్ర ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృఎష్టి సారించారు. మంగళవారం పార్లమెంటు సమావేశాల మధ్యలోనే ఆయన్ను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకొని వివరాలు తెలుసుకున్నారు. ఏపీ కుంభకోణంతో పోల్చితే ఢిల్లీ కుంభకోణం నీటి బొట్టంతేనని ఈ సందర్భంగా లావు ఆయనకు వివరించారు. సంబంధిత కీలక పత్రాలను అందజేశారు. రూ.90వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ.18 వేల కోట్లు దుర్వినియోగమయ్యాయని, అవికాకుండా మరో రూ.4 వేల కోట్లు బినామీ పేర్లతో దుబాయ్, ఆఫ్రికాలకు తరలించారన్న ఆరోపణలపై హోంమంత్రి ఆరా తీశారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్.సునీల్‌రెడ్డి రూ.2 వేల కోట్లను దుబాయ్‌కి తరలించిన కీలకపత్రాలను లావు అందించారు. ఈ లావాదేవీలపై ఈడీ క్షుణ్ణంగా దర్యాప్తు జరిపితే అనేక కీలక వివరాలు బయటపడతాయన్నారు. ఈ విషయంపై తాము క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిస్తామని అమిత్ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఏపీ మద్యం కుంభకోణం పర్యవసానాల వల్లే ఒక ఎంపీ రాజీనామా చేసి, రాజకీయాల నుంచి నిష్క్రమించారని కూడా లావు వివరించారు. రాష్ట్రంలోని 22 డిస్టిలరీలను చేజిక్కించుకుని అర్థంపర్థం లేని బ్రాండ్లతో 26 కొత్త కంపెనీలను ప్రారంభించారని, అంతర్జాతీయ బ్రాండ్లన్నింటినీ వెళ్లగొట్టారని తెలిపారు. ప్రభుత్వ దుకాణాలలో రూ.99 వేల కోట్ల మేరకు అమ్మకాలు జరిగితే, అందులో రూ.690 కోట్లు మాత్రమే డిజిటల్ లావాదేవీలు జరిగాయని, మిగతా సొమ్ములో అత్యధిక భాగం జగన్, ఆయన అనుయాయులు కబళించారని వివరించారు. కాగా, సోమవారం లోక్‌సభలో 2025-26 ఆర్థిక బిల్లుపై లావు శ్రీకృఎష్ణదేవరాయలు మాట్లాడుతూ జగన్ మద్యం కుంభకోణాన్ని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 20 మంది ప్రైవేట్ ఐఎంఎఫ్ఎల్‌లను, డిస్టిలరీలను అక్రమంగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకుని, 60శాతం ఉత్పత్తి సామర్థ్యాన్ని కొత్తగా ఏర్పాటైన కంపెనీలకు అప్పగించారని ఆరోపించారు. 2019-2024 మధ్య 38 కొత్త బ్రాండ్లను వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అవన్నీ అధికార పార్టీ అనుబంధ వ్యాపారులకు చెందినవని తెలిపారు. 26 కొత్త కంపెనీలు భారీ లాభాలు పొందాయని, రూ.20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం ేసకరణను పూర్తిగా నియంత్రించిందని, అధికార పార్టీ సహచరుల నియంత్రణలో ఉన్న బ్రాండ్‌లకు మాత్రమే అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. రూ.2,000 కోట్లు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో దుబాయ్‌కి మళ్లించారన్నారు. ఏపీలో మద్యం స్కాంకు కారణమైన వారిపై దర్యాప్తు చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

# గుంటూరులో ప్రకృతి వ్యవసాయంపై సెర్ప్ అధికారులకు శిక్షణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ స్థాయిలో ప్రకృఎతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రైతు సాధికార సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బి. రామారావు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ, సెర్ప్ సంస్థల భాగస్వామ్యంతో ప్రకృఎతి వ్యవసాయం సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోందని, జాతీయ స్థాయిలో ప్రకృఎతి వ్యవసాయ కార్యక్రమాన్ని విస్తృఎతంగా అమలు చేయాలని పిలువునిచ్చారు. జాతీయ ప్రకృఎతి వ్యవసాయ మిషన్ కార్యక్రమ అమలు లో భాగంగా మేనేజ్ జాతీయ సంస్థ ఆర్థిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృఎతి వ్యవసాయం ఆధ్వర్యంలో ప్రకృఎతి వ్యవసాయంపై ముడురోజుల రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం గుంటూరు పట్టణంలోని రాయల్ పార్క్ హోటల్ నందు ఈ రోజు బుధవారం ప్రారంభమైనది. ఈ శిక్షణ కార్యక్రమం లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వ్యవసాయ శాఖకు చెందిన డివ్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, సెర్ప్ నుంచి డీపీఎం, ఏపీఎం లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రైతు సాధికార సంస్థ సలహాదారులు,రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి శ్రీ డాక్టర్ డీవీ రాయుడు మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం కారణంగా మొక్కలు మరియు సూక్ష్మజీవుల మధ్య ఉండే సంబంధం బాగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృఎతిలో ఉచితంగా లభ్యం అయ్యే సూర్యకాంతిని వ్యవసాయ రంగానికి సమర్థవంతంగా సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా పంట ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. ప్రొఫెసర్ దబోల్కర్ పరిశోధనలను ప్రస్తావిస్తూ బహుళ పంటల సాగు విధానాలు ఒక ఎకరా విస్తీర్ణంలో ఐదు ఎకరాలకు సమానమైన ఉత్పాదకతగా మార్చగలవని వివరించారు. పెరుగుతున్న సాగు ఖర్చులు, నీటి కొరత, పర్యావరణ సంక్షోభాలు ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. అధిక రసాయనిక ఎరువుల వినియోగం కారణంగా భూసారం తగ్గిపోవడం, కార్బన్ ఉద్గారాలు పెరగడం, నీటి కాలుష్యం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయని, ఏలూరు ఘటనలో భారీ లోహాల కలుషిత నీరు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. 1970లో హెక్టారుకు 13 కేజీలు గా ఉన్న ఎరువుల వినియోగం 2022 నాటికి 190 కేజీలకు పెరిగిందని, ప్రపంచంలో అత్యధికంగా ఎరువులను వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా నాలుగవ దేశంగా మారిందని వివరించారు. అత్యధిక ఎరువుల వినియోగం కారణంగా ఆహార పోషక విలువలు తగ్గిపోవడం, తీవ్రమైన వేడిగాలులు, తుఫాన్లు పెరగడం, రైతుల ఆర్థిక సంక్షోభం తీవ్రతరం కావడం వంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలియజేశారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ప్రకృఎతి వ్యవసాయం సమగ్ర పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జీవామృఎతం వంటి జీవ ఉత్ప్రేరకాల వినియోగంతో 365 రోజులపాటు పంటలు పండించడం, నీటి సంరక్షణ పద్ధతులు అనుసరించడం వంటి చర్యల ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగా తక్కువ ఖర్చుతో కొనసాగించవచ్చని వివరించారు. మోడళ్ళను రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో నిర్వహిస్తూ రైతులకు సామూహిక అవగాహన కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉత్తమ రైతుల ప్రోత్సాహం, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం వంటి అంశాలు ప్రకృఎతి వ్యవసాయ కార్యక్రమ అమలులో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తక్షణమే ప్రకృఎతి వ్యవసాయ విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రకృఎతి వ్యవసాయం ద్వారా భూసారం మెరుగుపడి, దిగుబడి పెరిగి, ఆహార పోషక విలువలు మెరుగవ్వడంతో పాటు పర్యావరణ స్థిరత్వం సాధ్యమవుతుందని అన్నారు. జాతీయ ప్రకృఎతి వ్యవసాయ మిషన్ ఉద్యమం రసాయనాలపై ఆధారపడకుండా, రైతులకు స్వావలంబన పెంచేందుకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రకృఎతి వ్యవసాయాన్ని విస్తృఎతంగా ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, మేనేజ్ సంస్థ టెలీ సలహాదారు ఐశ్వర్య, సీనియర్ థిమాటిక్ లీడ్ లు చంద్రశేఖర్, గోపిచంద్, డాక్టర్ జాకీర్ హుసేన్, థి మాటిక్ లీడ్ శ్రీ సురేష్, సీనియర్ రిసోర్స్ పర్సన్ రామచంద్రం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై
# సీఎం చంద్రబాబు విచారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృఎతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృఎతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో మాట్లాడారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్ర ద్విచక్ర వాహనంపై రాజమండ్ర వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణకు ఆదేశించిన హోమ్‌మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రమాదావశాత్తు మృఎతి చెందలేదని, అనుమానాస్పదంగా చనిపోయారంటూ ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో హోం మంత్రి అనిత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృఎతిపై వస్తున్న ఆరోపణలపట్ల హోంమంత్రి అనిత స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణాలను ఆమె ఆరాతీశారు. పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కూడా అంగీకరించినట్లు ఎస్పీ నరసింహకిశోర్ హోంమంత్రికి వివరించారు.

# మంగళగిరికి గుడ్ న్యూస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు జిల్లా మంగళగిరికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఓ కీలక సమస్యకు కేంద్రం పరిష్కారం చూపింది. అంతే కాదు పూర్తిగా నిధులు భరించేందుకూ ముందుకొచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పైసా కూడా ఖర్చుపెట్టకుండానే ఈ సమస్య పరిష్కారం కాబోతోంది. గుంటూరు ఎంపీగా ఉన్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ఇది సాధ్యమైంది. గుంటూరు నగరంలో తాజాగా మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చింది. దీంతో గుంటూరు నగర వాసులకు ట్రాఫిక్ నుంచి విముక్తి కలిగింది. ఇప్పుడు ఇదే క్రమంలో మంగళగిరి నియోజకవర్గం పరిధిలోకి వచ్చే నంబూరు - మంగళగిరి ఆర్ఓబికి కేంద్రం 129 కోట్లు మంజూరు చేసింది. 4 వరుసలుగా నిర్మించే ఈ ఆర్వోబీకి రూ.129.18 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఈ వంతెనకు అయ్యే ఖర్చులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించబోతోంది. నంబూరు-మంగళగిరి మధ్య రైల్వే లెవెల్ క్రాసింగ్ నెంబర్ -14ను రూ.129.18 కోట్ల నిధులతో నాలుగు వరుసల ఆర్వోబీగా నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూవుదిద్దుకోనున్న క్రమంలో ఈ ఆర్వోబీ నిర్మాణం ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఇప్పటికే కేంద్రమంత్రి పెమ్మసాని గుంటూరు ఎంపీ సీటు పరిధిలో కేంద్రం నుంచి రావాల్సిన ప్రతీ రూపాయి రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కేంద్రమంత్రిగా తనకు ఉన్న పరపతితో ఇప్పటికే నాలుగు ఆర్వోబీలు తీసుకొచ్చిన పెమ్మసానికి 9 నెలల కాలంలో ఇది ఐదో ఆర్వోబీ కావడం విశేషం.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణంపై
# మంత్రి లోకేశ్ సంతాపం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృఎతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ గారి హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. వివిధ సంఘాలు పాస్టర్ గారి మృఎతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తాం అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

# చంద్రబాబు ఇఫ్తార్ బాయ్ కాట్ !

## ముస్లిం పర్సనల్ లాబోర్డు సంచలన పిలుపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్న తరుణంలో దానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వంపైనా దాని ప్రభావం పడుతోంది. రేవు విజయవాడలో చంద్రబాబు ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న రంజాన్ ఇఫ్తార్ పార్టీతో పాటు జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పార్టీల్ని సైతం బహిష్కరించాలని ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలువునిచ్చింది. విజయవాడలో ఈ మేరకు ప్రకటన చేసింది. ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ ఆస్తి హక్కును కాలరాసేలా కేంద్రం తెస్తున్న బిల్లుకు చంద్రబాబు పార్టీ టీడీపీ మద్దతునివ్వడంపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు నేతలు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో లాబోర్డు నాయకులు వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 41 సవరణలు ఉండగా.. వీటిలో నామమాత్రంగా ఆరు, ఏడు సవరణలు చేసి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్ ఆరోపించారు. దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందుల్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అధికార కూటమి పార్టీలు కేంద్రం తెస్తున్న వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇస్తున్నందున వారు ఏర్పాటు చేస్తున్న రంజాన్ ఇఫ్తార్ విందుల్ని బాయ్ కాట్ చేసి దూరంగా ఉండాలని ముస్లింలకు పర్సనల్ లాబోర్డు పిలువునిచ్చింది. తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని, అయితే వక్ఫ్ బిల్లుకు మద్దతునిస్తున్నందునే ఇఫ్తార్ విందుల బాయ్ కాట్ పిలువు ఇస్తున్నట్లు తెలిపింది. తద్వారా తమ నిరసన తెలపబోతున్నట్లు లాబోర్డు నేతలు తెలిపారు. కాబట్టి ముస్లింలు ఎవరూ ఈ విందుల్లో పాల్గొనవద్దని కోరింది. వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ముస్లింల హక్కులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకోవాలని కూడా కోరారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మతపరమైన అంశాల్లో జోక్యంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించారు. మతపరమైన నిర్వహణ ఆయా మతాలే చూసుకుంటాయని తెలిపారు. బిల్లులో పారదర్శకత లేదని, ముస్లింల పై జరుగుతున్న కుట్ర అని వారు ఆరోపించారు. ప్రతీ మతానికి వారికి సంబంధించిన భూములను రక్షించుకునేందుకు బోర్డులు ఉన్నాయని, ముస్లింలకు మాత్రమే బోర్డు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. భవిష్యత్తులో అన్నిమతాలకు ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగుతాయని, ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ లో భారీ నిరసన చేపడతామని ప్రకటించారు.

బంగ్లాదేశ్లో ప్రస్తుతం ఉద్రిక్తతలు మిన్నంటుతున్నాయి. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముహమ్మద్ యూనస్ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తమవుతుండగా, ఆయనను తొలగించి సైన్యం అధికారం చేపట్టే అవకాశముందని ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఈ సంక్షోభం ముదురుతున్న నేపథ్యంలో బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ అత్యవసరంగా సైనిక ఉన్నతాధికారులతో భేటీ అయినట్లు సమాచారం. ఈ సమావేశానికి ఐదుగురు లెఫ్టినెంట్ జనరల్స్, ఎనిమిది మంది మేజర్ జనరల్స్, స్వతంత్ర బ్రిగేడ్ కమాండర్లు సహా అనేక మంది కీలక సైనిక అధికారులు హాజరైనట్లు తెలుస్తోంది. ఈ భేటీలో భవిష్యత్తులో తీసుకోవాల్సిన కీలక చర్యలు, రాజకీయ అస్థిరతకు పరిష్కార మార్గాలు, సైనిక పాత్రపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.

1971 స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న సైనికుల వారసులకు 30% రిజర్వేషన్ను 1972లో షేక్ ముజిబుర్ రెహమాన్ ప్రభుత్వం అమలు చేసింది. అయితే, 2018లో విద్యార్థుల నిరసనల కారణంగా షేక్ హసీనా ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను రద్దు చేసింది. తాజాగా, 2024 జూన్లో హైకోర్టు ఈ రిజర్వేషన్లను పునరుద్ధరించాలనే తీర్పు ఇచ్చింది. దీంతో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారి, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలపై దాడులు జరిగాయి. 2024లో విద్యార్థుల నేతృత్వంలోని నిరసనలు షేక్ హసీనా ప్రభుత్వాన్ని పదవి నుంచి తొలగించాయి. ఈ నిరసనలు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడిని కలిగించాయి,

## బంగ్లాదేశ్ లో సైనిక పాలన?

ఫలితంగా ఆమె రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆమె తొలగింపుతో, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.

ప్రజలు,విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకున్న యూనస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలం అయ్యింది. యూనస్ ప్రభుత్వం శాంతి భద్రతలను పరిరక్షించడంలో విఫలమైంది. ప్రదర్శనలు మరియు హింసాత్మక సంఘటనలు పెరిగాయి, ఇది ప్రభుత్వ నియంత్రణలో లోపాల ను చూపిస్తుంది. విద్యార్థుల నిరసనలతో సంబంధిత సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రదర్శనకారులపై పోలీసు చర్యలు, ప్రభుత్వ అనార్ధకతపై విమర్శలు వచ్చాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను ప్రభుత్వం సమ-ర్థవంతంగా ఎదుర్కోలేకపోయింది. ఇది పౌరులలో అసంతృప్తిని పెంచింది. యూనస్ ప్రభుత్వం చారిత్రక పునఃరచనకు ప్రాధాన్యం ఇచ్చింది, కానీ ఇది వివాదా లకు దారితీసింది. 1971 స్వాతంత్ర్య పోరాటంలో షేక్ ముజిబుర్ రెహ్మాన్ పాత్రను తగ్గించడం, ఇతర నాయకుల పాత్రను పెంచడం వంటి చర్యలు విమర్శలకు గురయ్యాయి. భారతదేశంతో సంబంధాలు, యూరోపియన్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఆర్థిక సహకారం వంటి అంశాలలో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొంది.

తర్వాత యూనస్ ప్రభుత్వం 2025 డిసెంబర్ నుండి 2026 జూన్ మధ్యలో ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించింది. షేక్ హసీనా తొల గింపులో ప్రధాన పాత్ర పోషించిన విద్యార్థులు, 2025 ఫిబ్రవరిలో "నేషనల్ సిటిజన్ పార్టీ" (ఎన్ సి పి ) అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ, దేశంలో కొత్త రాజకీయం తీసుకురావాలని, పాత పార్టీలైన అవామీ లీగ్ మరియు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీల మధ్య ఉన్న విభజనలను తొల గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాజకీయ అస్థిరత, తాత్కాలిక ప్రభుత్వం పై ప్రజల్లో అసంతృప్తి, సైనిక పాలనకు సంబంధించిన ఊహాగానాలకు దారి తీశాయి. సైన్యం, ప్రభుత్వం, విద్యార్థి ఉద్యమాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా, సైనికులు పాలనలోకి వస్తారనే చర్చలు జరుగు తున్నాయి. రాజకీయ సంక్షోభంలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువులు, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి హక్కులు, రక్షణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పరిణామాలు, మైనారిటీల భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తాత్కాలిక ప్రభుత్వం, దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ప్రయ త్నిస్తోంది. ఇన్ఫ్లేషన్ను ఎనిమిది శాతం కంటే తక్కువకు తగ్గించేందుకు లక్ష్యం గా పెట్టుకుంది. అంతేకాకుండా, స్పేస్ఎక్స్ యొక్క స్టార్లింక్తో ఒప్పం దం కుదుర్చుకుని, దేశవ్యాప్తంగా నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను అందిం చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రధానంగా, రిజర్వేషన్ విధానాలపై వివాదాలు, మైనారిటీలపై హింస, ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుపై చర్చలు, సైనిక పాలనకు అవకాశాలు వంటి అంశాలు బంగ్లాదేశ్ లో అగ్గిని రాజేస్తూనే ఉన్నాయి.

ఇప్పుడు కనుక బంగ్లాదేశ్లో సైనిక పాలన వస్తే అది ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయొచ్చు. దీని వల్ల ప్రజాస్వామ్య విధానం బలహీనపడుతుంది. ఎన్నికలు జరుగకపోవచ్చు లేదా పూర్తిగా సైన్యం నియంత్రణలోనే జరిపే అవకాశముంది. పౌర హక్కులకు ప్రాధాన్యత ఉండకపోవచ్చు, మానవ హక్కుల ఉల్లంఘనలు జరగొచ్చు. మీడియాపై నియంత్రణ పెరుగుతుంది, స్వేచ్ఛా భావనపై నియంత్రణ పెరగొచ్చు. బంగ్లాదేశ్లో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తూ వస్తున్నారు. సైనిక పాలన వచ్చినట్లయితే, నిరసనలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. స్పందించే స్వేచ్ఛ తగ్గిపోవచ్చు, నిరసనలను అణిచివేయడానికి సైన్యం మరింత బలంగా వ్యవహరించవచ్చు. పౌరుల వ్యక్తిగత హక్కులు పరిమితమవు తాయి, అంటే స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం తగ్గిపోతుంది. ఇక ఆర్థిక కోణంలో గమనిస్తే విదేశీ పెట్టుబడులు తగ్గిపోతాయి, ప్రైవేట్ కంపెనీలపై నియంత్రణ పెరుగుతుంది, ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. బంగ్లాదేశ్లోని గార్మెంట్ పరిశ్రమ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ సైనిక పాలన వల్ల నేర నియంత్రణ కఠినంగా ఉ ంటుంది. తీవ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. సరిహద్దు భద్రత పెరుగవచ్చు.

మొత్తం మీద, బంగ్లాదేశ్ ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మార్పులను, అస్థిరతను ఎదుర్కొంటోంది. విద్యార్థి ఉద్యమాలు, కొత్త రాజకీయ పార్టీలు, సైనిక పాలన ఊహాగానాలు, మైనారిటీల పరిస్థితి వంటి అంశాలు దేశ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఈ పరిస్థితుల్లో సైనిక పాలన వచ్చినట్లయితే ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది, పౌర హక్కులు క్షీణిస్తాయి, విదేశీ పెట్టుబడులు తగ్గుతాయి, భారత్తో సంబంధాలు మారవచ్చు, అయితే అవినీతి నియంత్రణ, భద్రత పెరుగుతాయి. ఇది బంగ్లాదేశ్ భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ.

# క్రిప్టో కరెన్సీతో ఆర్థిక విప్లవం రాబోతుందా ?



- బ్లాక్చైన్ టెక్నాలజీ ఆధారంగా పని చేసే డిజిటల్ కరెన్సీ
- డాలర్ లేదా పౌండ్కు ప్రత్యామ్నాయంగా మారుతున్న వైనం
- అమెరికా డాలర్పై ఆధారపడాల్సిన అవసరం తగ్గిపోవటం ఖాయం
- ప్రధాన క్రిప్టో కేంద్రంగా ఆసియా పసిఫిక్ ప్రాంతం
- క్రిప్టో కరెన్సీ తో డాలర్ను పూర్తిగా భర్తీ చేయడం కష్టం అనటం నిస్సందం

**తేజస్వి**
**హైదరాబాద్**

క్రిప్టోకరెన్సీ బ్లాక్చైన్ టెక్నాలజీ ఆధారంగా పని చేసే ఒక డిజిటల్ కరెన్సీ. ఇది ప్రభుత్వం లేదా బ్యాంకుల ఆధీనంలో లేని స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను సృష్టించగలదు. ప్రస్తుతం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ డాలర్పై ఆధారపడి ఉంది. అయితే, క్రిప్టోకరెన్సీ వినియోగం పెరిగితే, ఇది డాలర్కు ప్రత్యామ్నాయంగా మారవచ్చు. దీనివల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావచ్చు. క్రిప్టోకరెన్సీ ద్వారా ప్రపంచ వాణిజ్యానికి కలిగే ప్రయోజనాలు గమనిస్తే, అమెరికా డాలర్ ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా ఉంది. అయితే, బిట్కాయిన్, ఇథీరియం వంటి క్రిప్టోలు ఎక్కువమంది చేతికి చేరితే, అమెరికా డాలర్పై ఆధారపడాల్సిన అవసరం తగ్గిపోతుంది. ఇది అమెరికా ఆర్థిక విధానాలపై ప్రాముఖ్యతను తగ్గించవచ్చు కానీ, అదే సమయంలో అమెరికా క్రిప్టో మార్కెట్లో ముందంజలో ఉంటే, దీని వృద్ధికి కూడా తోడ్పడవచ్చు.

ఇక యుకె విషయానికి వస్తే, యుకె అంతర్జాతీయంగా ఆర్థిక సేవల విషయంలో ముందంజలో ఉంది. డాలర్ లేదా పౌండ్కు ప్రత్యామ్నాయంగా, తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ లావాదేవీలు చేయడానికి యుకె వ్యాపార సంస్థలు క్రిప్టోను ఉపయోగిస్తున్నాయి. యుకె లోని పెద్ద పెట్టుబడిదారులు, సంస్థలు క్రిప్టోను స్టాక్ మార్కెట్ల మాదిరిగానే ఉపయోగిస్తున్నారు. యుకె ప్రభుత్వం ఓ పక్క క్రిప్టోపై నియంత్రణ విధించే చర్యలు తీసుకుంటున్నప్పటికీ, దానిని సమ-ర్థనీయంగా ఉపయోగించడానికి అనువైన మార్గాలను అన్వేషిస్తోంది.

సింగపూర్ ఇప్పటికే క్రిప్టో ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోంది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధాన క్రిప్టో కేంద్రంగా మారే అవకాశం ఉంది. దీని వల్ల అంతర్జాతీయ పెట్టుబడులు పెరగడంతో పాటు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. భారతదేశంలో క్రిప్టోను చట్టబద్ధం చేయడంపై ఇప్పటికీ చర్చలు కొన సాగు తున్నాయి. అయితే, ఇది లీగల్ అయితే, విదేశీ పెట్టు బడులు భారతదేశానికి భారీగా ప్రవహించే అవకాశం ఉంది. అంతే గాక, భారతీయులు అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ఆధారిత లావాదేవీలకు ప్రత్యామ్నాయం ఉండే అవకాశం ఉంటుంది.

ఇకపోతే ధనికులు ఎక్కువ ఈ క్రిప్టో వైపు ఆసక్తి చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం హై రిస్క్ – హై రివార్డు ఉండటమే. క్రిప్టో మార్కెట్లో ఎంత పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెడతారో ,దానికి ఊహించని స్థాయిలో లాభాలు అందుకుంటారు. ఇందులో ఉన్న రిస్క్ ను తీసుకోవడానికి ధనిక వర్గం చూపిన ఆసక్తి ఈ రిస్క్ ఉ ండటం వల్ల చిన్నమొత్తంలో పెట్టుబడులు పెట్టేవారు పెట్టడానికి వెనుకాడుతున్నారు. ధనికులు టెక్నాలజీపై మంచి అవగాహన కలిగి ఉంటారు. ఈ కారణంగా, వారు కొత్త ఆర్థిక వ్యవస్థలలో ముందుగా ప్రవేశిస్తారు. బ్యాంకుల ఆధీనంలో లేకుండా తమ సంపదను నిల్వ చేసుకోవడానికి క్రిప్టో ఉత్తమ మార్గంగా కూడా ధనిక వర్గం భావిస్తున్నారు. ఈ ప్రధాన కారణాల వల్లే ధనికులు ఎక్కువ శాతం మంది దీని వైపు ఆసక్తి చూపిస్తున్నారు.

ఇక క్రిప్టో భవిష్యత్తులో డాలర్కు ప్రత్యామ్నాయంగా మారగలదా అన్న కోణంలో చూస్తే, ప్రస్తుతానికి, క్రిప్టో కరెన్సీ పూర్తిగా డాలర్ను భర్తీ చేయడం కష్టం. కానీ, దీని ఆదరణ పెరిగితే, అంతర్జాతీయ లావాదేవీల్లో క్రిప్టోను ప్రధానంగా ఉపయోగించే అవకాశం ఉ ంది. కొన్ని దేశాలు ఇప్పటికే క్రిప్టోను లీగల్ టెండర్గా ప్రకటించాయి, ఇది భవిష్యత్తులో మరిన్ని దేశాలకు మార్గం సుగమం చేస్తుంది. క్రిప్టో ప్రధాన ప్రయోజనాలు దాదాపు అన్ని రంగాల్లోకి విస్తరిస్తూ ఉన్నాయి. కేంద్ర బ్యాంకుల మీద ఆధారపడకపోవడం అంటే ప్రభుత్వాల నియంత్రణ లేకుండా, స్వేచ్ఛగా లావాదేవీలు జరపడంబీపెద్ద మొ-త్తంలో లావాదేవీలు తక్కువ సమయంలో జరగడం,అంతర్జాతీయ లావాదేవీలు సులభంగా, తక్కువ ఖర్చుతో జరగడం,సైబర్ భద్రత పెరగడం అంటే బ్లాక్చైన్ టెక్నాలజీ ద్వారా అత్యధిక భద్రత కలిగి ఉండడం, మధ్యవర్తులు లేకుండా నేరుగా లావాదేవీలు జరగడం వంటివి ఈ క్రిప్టోకి ఉన్న ప్రధాన ప్రయోజనాలు.

విమానాశ్రయాల్లో టికెట్ బుకింగ్,ఫుడ్ కోర్ట్ లావాదేవీలు,డ్యూటీ ఫ్రీ స్టోర్స్ వంటి సేవలుబీ హోటల్స్ మరియు రెస్టారెంట్స్ లో ప్రపంచ నలుమూలల నుండి వచ్చే టూరిస్టులు టూరిస్టు డబ్బు మార్చాల్సిన అవసరం లేకుండా క్రిప్టో ద్వారా చెల్లింపులు చేయగలగడం, షాపింగ్ మాల్స్ లో లావాదేవీలు జరపడంబీ వంటి విషయాల్లో క్రిప్టో కరెన్సీ కూడా ఉపయోగకరంగానే ఉంటుంది.

ఇకపోతే ఈ క్రిప్టోతో వచ్చే సమస్యలు చూస్తే, క్రిప్టో వాలెట్కు సంబంధించిన ప్రైవేట్ కీ (పాస్ వర్డ్ ) మర్చిపోతే, ఆ ఖాతాలోని మొత్తం డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంది. బ్యాంకుల మాదిరిగా పాస్వర్డ్ రీసెట్ చేయడం సాధ్యం కాదు. క్రిప్టో ధరలు గంటల వ్యవధిలోనే భారీగా మారుతాయి. ఇది పెట్టుబడిదారులకు చాలా రిస్క్ కావచ్చు. ప్రభుత్వాలు నియంత్రించలేకపోవడం వల్ల మోసాలకు అవకాశం ఉంటుంది. కొందరు దీన్ని నేరపూరిత కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. క్రిప్టో ఎక్స్ఛేంజ్లు హ్యాక్ (సైబర్ హ్యాకింగ్ )అవ్వడం వల్ల కోట్ల రూపాయలు నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. సోషల్ మీడియా, బహిరంగ ప్రకటనలు వల్ల క్రిప్టో మార్కెట్లో కృత్రిమంగా భారీ మార్పులు వచ్చే అవకాశం ఉంది.

క్రిప్టోకరెన్సీలో పెట్టుబడి పెట్టాలంటే ముందు అధ్యయనం చేయాలి. మార్కెట్ ట్రెండ్స్ ,క్రిప్టో వాల్యూను రీసెర్చ్ చేయాలి,విశ్వసనీయమైన క్రిప్టో న్యూస్ వెబ్సైట్లు , ఫోరమ్లను గమనిస్తూ ఉండాలి. పెట్టుబడి మొత్తాన్ని విభజించుకోవాలి. స్టోరేజీ కోసం సురక్షితమైన వాలెట్లు ఉపయోగించాలి(హార్డ్వేర్ వాలెట్లు మెరుగైనవి). పెట్టుబడి కోసం మాత్రమే ఉపయోగించగలిగే మొత్తాన్ని మాత్రమే క్రిప్టోలో పెట్టాలి,అంతే గానీ పూర్తీ మొత్తం పెట్టకూడదు. అధిక భద్రత కలిగిన ఎక్స్ఛేంజ్లను మాత్రమే ఉపయోగించాలి,లావాదేవీల రికార్డును సురక్షితంగా ఉంచుకోవాలి. వేగంగా డబ్బు సంపాదించాలనే ఉ ద్దేశంతో కాకుండా, దీర్ఘకాల పెట్టుబడులపై దృష్టి పెట్టాలి.

క్రిప్టోకరెన్సీ భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు పెను మార్పును తీసుకురాగలదు. అయితే, ఈ విషయంలో సరైన నియంత్రణలు, భద్రతా ప్రమాణాలు అవసరం. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది దానిని అంగీకరిస్తే, ఇది డాలర్కు ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. క్రిప్టో ద్వారా వ్యాపారాలు వేగంగా ఎదగడంతో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది.

# తెలుగుదేశం గెలుపు పై కేసీఆర్ విశ్లేషణ సహేతుకమైనదేనా?

- తెలంగాణలోనూ ఎన్నికల నాటికి టిడిపి కూటమి వస్తోందని ప్రచారం
- బిఆర్ ఎస్ ఓటమికి నాటి ఎన్నికలో టిడిపి పోటీలో లేకపోవటమేనన్నది నిజం
- తెలంగాణా లో భారత రాష్ట్ర సమితిని కాపాడుకోవడం కోసం రంగంలోకి కేసీఆర్
- ప్రతి చిన్న విషయానికి చంద్రబాబును బూచిగా చూపడం మేంటి?
- మళ్లీ ప్రాంతీయ వాదనలు తెరపైకి తీసుకువస్తున్న వైనం



**ఎన్. ప్రసాద్**
**9849625610**

తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేయ్యడం లేదట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా? అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలను సమీక్షించుకొని దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి రాజకీయ పార్టీలు ఎన్నికల ఫలితాలను దిక్సూచిగా భావిస్తాయి. కానీ కేసీఆర్ రూటే సెపరేటు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు గెలుపును వక్రీకరించి సంతృప్తి పొందేప్రయత్నం చేశారు కేసీఆర్. ఆంధ్రప్రదేశ్లో జగన్ చిత్తు గా ఓడిపోయి చంద్రబాబు ప్రభుత్వం కొలువు దీరి తొమ్మిది నెలలు అవుతుంది. తెలంగాణలో తాము కోలుకోవడం ఎలాగో ఆలోచించకుండా చంద్రబాబు కూటమి లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో అధికారం లోకి వచ్చే వాడా అని మాట్లాడి కేసీఆర్ తన అల్ప బుద్ధు లు బయట పెట్టుకొన్నారు. తెలంగాణలో తాము జీరోలుగా మారిన విషయం వదిలేసి పక్క రాష్ట్రంలో చంద్రబాబు గెలుపు పై ఏడవడటం వల్ల తనకు వచ్చే లాభ మేమిటో ఆయనకే తెలియాలి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ పట్ల తండ్రీకొడుకులైన కేసీఆర్కూ, కేటీఆర్కూ అమితమైన ప్రేమ ఉందన్న విషయం అం దరికీ తెలిసిందే. తెలంగాణలో తాము ఎందుకు సోది లో లేకుండా పోయామో సమీక్షించుకోవాల్సింది పోయి ఇంకా చంద్రబాబు పై ఏడిస్తే మరింత నష్టమే తప్ప లాభం ఉండదు. తెలంగాణలో ప్రస్తుతం జీరోగా మారిన కేసీఆర్ ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు గెలుపు ను తక్కువచేసి మాట్లాడితే తెలంగాణలో తాను హీరో అవుతాను అనుకొంటున్నాడు. అధికార మదంతో కన్నుమిన్ను గానకుండా వ్యవహరించిన వారిని పక్క రాష్ట్రం ప్రజలు ఎవరి కుర్చీనో మడతపెడితే కేసీఆర్ కి ఎందుకంత కడుపు మంట. తెలంగాణ లో ఉనికి కోల్పోయిన కేసీఆర్ ఆంధ్రాలో చంద్రబాబు అద్భుత గెలుపు పై చేసిన విశ్లేషణలకు విలువ ఉంటుందా? తెలంగాణా లో భారత రాష్ట్ర సమితిని కాపాడుకోవడం కేసీఆర్ ప్రస్తుతం చేయాల్సిన పని. కావునా ఎన్నికల్లో ఓడిపోయిన వారి వ్యాఖ్యలు, విశ్లేషణలకు పెద్దగా విలువ ఉండదని ఆయన గుర్తించాలి.

ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి ఘన విజయం సాధించిన నేపథ్యంలో తెలంగాణలో కూడా ఎన్డీయే కూటమి ఎందుకు ఏర్పడకూడదు? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా ఎన్డీయే ప్రయోగం అమలు చేయ్యనున్నారని,ఇక్కడకూడా ఎన్డీయే కూటమి రూపుదిద్దుకోబోతున్నదని పసిగట్టిన కేసీఆర్ తెలంగాణా లో చంద్రబాబు రాజకీ యం చేయాలనుకుంటే సహించేది లేదంటూ అవాకులు, చెవాకులు పేలారు. తెలంగాణాలో చంద్రబాబుని బూచిగా చూపెట్టి రాజకీయంగా తానూ బలపడాలి అనుకోవడం సిగ్గుచేటు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ ఓట్ల పరంగా కొన్ని జిల్లాలలో బలంగా ఉంది. సొంతంగా పోటీ చేస్తే సీట్లు గెలుచుకోకపోవచ్చు . కానీ ప్రధాన పార్టీలతో జతకట్టి పోటీ చేస్తే మాత్రం కొన్ని చోట్ల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలదు. అందుకే కేసీఆర్ లో వణుకు మొదలైంది. ఇక్కడ కూడా ఎన్డీయే కూటమి ఏర్పడితే ప్రధానంగా నష్టపోయేది కేసీఆర్ మాత్రమే. అందుకే ఆయన మళ్ళీ చంద్రబాబుకు తెలంగాణలో ఏం పని అంటూ మళ్లీ ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఎన్నికల్లో తాను ఎందుకు ఓడిపోయానో గుర్తించడానికి కేసీఆర్ నిరాకరిస్తున్నారు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని, పదేళ్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలించానని కేసీఆర్ చెప్పుకొన్నారు. మరి ఇబ్బందులు లేకుండా పరిపాలిస్తే ప్రజలు ఎందుకు ఓడించి పామ్ హౌస్ కి పరిమితం చేశారు? అంత బ్రమ్మా%శీ%ద%శీ%గా పాలిస్తే అసెంబ్లీకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుతున్న ప్రశ్నలకు ఎందుకు జవాబు చెప్పరు? తాను అధికారం నుంచి తప్పుకోవడం వల్లనే తెలంగాణ ప్రజలు గోస పడుతున్నారని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తన పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన భ్రమిస్తున్నారు. తాను మాత్రమే అద్భుతంగా పాలించగలనని, మిగిలిన వాళ్లు ముఖ్యమంత్రులుగా పనికిరారని కేసీఆర్ భావిస్తున్నారు. ఎత్తులు, కుట్రలతో త్వరలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తాననుకొంటున్నారు. తెలంగాణలో తాను ఎందుకు ఓడిపోయ్యానో తెలుసుకోలేకపోయిన కేసీఆర్, ఆంధ్రప్రదేశ్లో కూటమి లేకపోతె చంద్రబాబు అధికారంలోకి వచ్చేవాడా అని విశ్లేషించడం విడ్డురంగా వుంది అంటున్నారు ప్రజలు. కూటమి వల్లనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారని కేసీఆర్ ఆషామాషీగా అనలేదు. అలా అని చంద్రబాబు గెలుపును చులకన చేసి తన ఓటమిని దాచి పెట్టె ప్రయత్నం చేశారు.

ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. జగన్ వంటి వారు ముఖ్యమంత్రి కాకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీర్పు ఇచ్చారు. అందుకే ప్రజలు దేశ చరిత్రలోనే అంత భారీ మెజారిటీ తో తెలుగుదేశం%-%జనసేన%-%బీజేపీ కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లతో గెలిపించారు. దేశంలో అంత భారీ మెజారిటీ ఎవరికీ దక్కలేదు. ప్రజలు ఇచ్చిన అపూర్వ తీర్పును కేసీఆర్ అవమానించారు. రాజకీయాలలో అన్ని రోజులూ ఒకేలా ఉండవు. తన పాలన చూసి ప్రజలు మురిసిపోతున్నారు అనుకొంటున్నారు కేసీఆర్. దానినే నమ్మి మళ్లీ అధికారం ఇస్తారు అనుకొంటున్నారు. తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్లో జగన్రెడ్డి వ్యక్తి పూజకు అలవాటు పడ్డారు. తమ నాయకత్వాన్ని మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారని భ్రమిస్తున్నారు. కేసీఆర్ ఓటమి తర్వాత ఏకంగా ప్రజలపై కూడా అలిగారు. తనను ఓడించిన జనంపై అలిగి ఫాంహౌజ్కు వెళ్లిపోయారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు. అధికారంతో విర్రవీగిన వారికి ప్రజలే వారి స్థానాన్ని గుర్తుచేసారు. కేసీఆర్కు బ్రహ్మరథం పట్టింది ప్రజలే. పాతాళంలోకి నెట్టింది ప్రజలే. కానీ ప్రజలు అత్యాశకు పోయారని నిందించడం కేసీఆర్ బాధ్యాతా రాహిత్యం. ఇప్పటికైనా కోల్పోయిన ప్రజా విశ్వాసాన్ని తిరిగి పొందే ప్రయత్నం చెయ్యాలి కేసీఆర్. చంద్రబాబు పై విషం చిమ్మడం మానాలి. ఆయన తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. మరెన్నో అవమానాలను అనుభవించారు. చంద్రబాబు జయాపజయాలకు పొంగి, కుంగి పోలేదు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. మరెన్నో అవమానాలను అనుభవించారు. ఇప్పటికైనా కేసీఆర్ హుందాగా వ్యవహరించాలి. అవకాశం దొరికినప్పుడల్లా చంద్రబాబును అవమానించడం కేసీఆర్ మానుకోవాలి. 2019లో చంద్రబాబు ఓడిపోయినప్పుడు కూడా ఆయనకు రిటన్ గిఫ్ట్ ఇచ్చానని విర్ర వీగారు కేసీఆర్. మరి 2023 ఎన్నికల్లో చంద్రబాబు ఏ రూపంలో రిటన్ గిఫ్ట్ ఇచ్చారో తెలియదు గానీ ఇప్పుడు ఓడిపోయి పార్టీని కూడా కాపాడుకోలేని దుస్థితిలో ఉన్న కేసీఆర్, చంద్రబాబు ని చులకన చెయ్యడం మానుకోవాలి.

# గాజా ఘర్షణలు: పౌరుల మరణాల సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య ఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల గాజాలో చోటుచేసుకున్న వైమానిక దాడులు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. గత 24 గంటల్లో 62 మంది పౌరులు మరణించారని గాజా అధికారులు వెల్లడించారు. వీరిలో చిన్నారులు కూడా ఉన్నారని తెలుస్తోంది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ వద్ద ఉన్న పునరావాస కేంద్రంపై జరిగిన దాడిలో పెద్ద సంఖ్యలో శరణార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అంతర్జాతీయ సమాజాన్ని కదిలించేలా ఉంది.

1948లో ఇజ్రాయిల్ ఏర్పడినప్పటి నుంచి పాలస్తీనా భూభాగంపై వివాదం కొనసాగుతోంది. 1967లో జరిగిన యుద్ధం తర్వాత గాజా మరియు వెస్ట్ బ్యాంక్లో ఇజ్రాయిల్ ప్రభావం పెరిగింది. 2007లో హమాస్ గాజా పాలనను చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయిల్ కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నది. గాజాలో నివసించే ప్రజలు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలకు కూడా నోచుకోలేని పరిస్థితి నెలకొంది. ఇది మానవీయ సంక్షోభానికి దారితీస్తోంది.

ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఘర్షణ ప్రతి కొన్ని సంవత్సరాలకు ఒకసారి ఉధృతమవుతుంది. రాకెట్ దాడులు, వైమానిక దాడులు పౌరుల ప్రాణాలను హరిస్తున్నాయి. ఇజ్రాయిల్ అధునాతన ఆయుధ వ్యవస్థలతో బలమైనదిగా ఉన్నప్పటికీ, హమాస్ రాకెట్లు కూడా కొన్ని ఇజ్రాయిల్ నగరాల్లో నష్టం కలిగిస్తున్నాయి. అయితే ప్రాణ నష్టం ఎక్కువగా పాలస్తీనా ప్రజలవైపే జరుగుతోంది. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యునైటెడ్ నేషన్స్, అమెరికా, యూరోపియన్ యూనియన్ లాంటి అంతర్జాతీయ సంస్థలు శాంతి స్థాపన కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, దీని ఫలితాలు కనిపించడం లేదు. మానవ హక్కుల సంఘాలు ఇజ్రాయిల్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి. అనేక నివేదికల ప్రకారం, ఇజ్రాయిల్ దాడుల్లో అత్యధికంగా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు, హమాస్ రాకెట్ దాడులు కూడా న్యాయసమ్మతమైనవి కావు. రెండు వర్గాలూ శాంతి కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

ఈ సమస్యను పరిష్కరించడానికి కొన్ని కీలక చర్యలు అవసరం. మొదటగా, ఇరు దేశాలు తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించాలి. చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలి. పాలస్తీ నా స్వయం నిర్ణయ హక్కును గౌరవించేలా ఓ రాజకీయ దిశలో మార్గం సిద్ధం చేయాలి. గాజాలోని ప్రజలకు తక్షణ సహాయ కార్యక్ర మాలు చేపట్టాలి. ఇజ్రాయిల్, పాలస్తీనా నేతలు శాంతి ఒప్పందం చేసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం రావాలంటే అంతర్జాతీయ సమాజం మరింత చురుకైన పాత్ర పోషించాలి. యుద్ధం ఎవరికి ప్రయోజనం చేకూర్చదు. కాల్పుల మోత, నాశనాన్ని నిలిపి వేయదకపోతే మరిన్ని అమాయక ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.

**అప్పన్న గొనప 9440733620.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
విజయవాడ
గురువారం
27 మార్చి 2025



# ఎమ్మెల్యే బసనగౌడకు భాజపా షాక్.. ఆరేళ్లు బహిష్కరణ వేటు



బెంగళూరు: కర్ణాటక భాజపా ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ పై ఆ పార్టీ బహిష్కరణ వేటు వేసింది. ఆరేళ్ల పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించినట్లు తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంటూ భాజపా కేంద్ర క్రమశిక్షణ కమిటీ ఆయనకు లేఖ రాసింది. పార్టీతో పాటు మాజీ సీఎం బీఎస్ యడియూరప్పకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఫిబ్రవరి 10న షోకాజ్ నోటీసులు జారీ చేసిన భాజపా.. తాజాగా ఆయనపై కఠిన చర్యలు తీసుకుంది.

**బసనగౌడ రియాక్షన్ ఇదే..**పార్టీ నుంచి తనను బహిష్కరించడంపై ఎమ్మెల్యే బసనగౌడ స్పందించారు. వారసత్వ రాజకీయాలు, అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు, పార్టీలో సంస్కరణలు, వ్యక్తుల ఆధిపత్యాన్ని తొలగించాలని, ఉత్తర కర్ణాటకను అభివృద్ధి చేయాలని అడిగినందుకు తనను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించారని ఆరోపించారు. ముక్కుసూటిగా మాట్లాడినందుకు ఇది పార్టీ తనకు ఇచ్చిన రివార్డుగా పేర్కొన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా, ఉత్తర కర్ణాటక అభివృద్ధి, హిందుత్వ కోసం తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఇదే ఉత్సాహం, దృఢ సంకల్పంతో ప్రజాసేవ చేస్తానని, తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

# తప్పుదోవ పట్టించే ప్రకటనలు నియంత్రించండి

- ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని' ఏర్పాటు చేయాలి
- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కు 'సుప్రీం' కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ : తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి తీవ్ర హాని చేస్తాయని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి 'ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని' ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. రెండు నెలల్లోగా ఈ మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.


డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్టు-1954 కింద నిషేధించిన ప్రకటనలకు సంబంధించి అభ్యంతరాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్రాలు రూపొందించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. వీటిని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని, దీని గురించి ప్రచారం కూడా కల్పించాలని స్పష్టం చేసింది.

1954 చట్టంలోని నిబంధనల అమలుపై పోలీసులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కట్టడికి సంబంధించి గతంలో పలు సూచనలు చేసిన న్యాయస్థానం.. ప్రకటనలు జారీ చేసే ముందు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రూల్ 1994 ప్రకారం స్వీయ ధ్రువీకరణ తీసుకోవాలని ఆదేశించింది.

ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని పేర్కొంటూ ఆ సంస్థను మందలించింది. అనంతరం పతంజలి ఆయుర్వేద సంస్థ కూడా సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రకటనల కట్టడి చర్యల్లో భాగంగా సుప్రీం తాజా ఆదేశాలు జారీ చేసింది.

## బాలాసోర్ ఐటీఆర్‌లోని క్షిపణి పరీక్ష

### 32 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు



బాలాసోర్: ఒడిశాలోని చాందీపుర్ ప్రాంతంలోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి క్షిపణి పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని గ్రామాలలో నివసిస్తున్న సుమారు 32,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. ఐటీఆర్ లాంచ్ ప్యాడ్ -3 నుంచి దగ్గరగా ఉన్న ఆరు గ్రామాల ప్రజలను బుధవారం తెల్లవారుజామున సమీపంలోని మూడు ప్రభుత్వ కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. క్షిపణి పరీక్షలు ముగిసే వరకు ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఉండాలని సూచించింది. వారి వసతి, ఇతర అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. ప్రజల అవసరాలు, బాగోగులు చూడడానికి వంద మందికిపైగా మంది ప్రభుత్వ సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.

## సభలో నన్ను మాట్లాడనివ్వట్లేదు

### రాహుల్ గాంధీ విమర్శలు!



దిల్లీ: లోక్‌సభలో తనను మాట్లాడేందుకు అనుమతించడంలేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు మాత్రం ఇది సరైన మార్గం కాదన్నారు. ఏం జరుగుతోందో తనకు తెలియడంలేదని.. మాట్లాడేందుకు అనుమతి కోరినా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయమని గుర్తు చేశారు. బుధవారం లోక్‌సభ వాయిదా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

"నేను ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడేందుకు అనుమతించడం లేదు. మేం చెప్పాలనుకొనే అంశాలను లేవనెత్తేందుకు మాకు అనుమతి ఇవ్వడం లేదు. నేనేమీ చేయలేదు. ఒక్కమాట కూడా మాట్లాడకుండా కూర్చున్నా. ఏడెనిమిది రోజుల నుంచి నన్ను మాట్లాడేందుకు అనుమతించట్లేదు. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ చోటులేదు. ఇటీవల ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడినప్పుడు నేను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నా.. కానీ మాట్లాడేందుకు అనుమతించలేదు.మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించకపోవడం అప్రజాస్వామికం" అని రాహుల్ అన్నారు.

మరోవైపు, బుధవారం సభా కార్యకలాపాల సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. సభా గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలు పాటించాలని సూచించారు. సభలోని సభ్యులు హుందాగా వ్యవహరించాలన్నారు. సభ్యుల ప్రవర్తన ఈ సభ ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదని అనేక సందర్భాల్లో తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ సభలో తండ్రీ కూతురు, తల్లీ కుమార్తె, భార్యా భర్తలను సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రతిపక్ష నేత 349 రూల్ (సభలో సభ్యులు పాటించాల్సిన ప్రవర్తనా నియమావళిని సూచించే నిబంధన) ప్రకారం నడుచుకుంటారని తాను ఆశించినట్లు తెలిపారు.

# దాడులు ఆపకుంటే.. బందీలంతా శవపేటికల్లో

### ఇజ్రాయెల్ దాడులు ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయిః హమాస్



గాజా ఇజ్రాయెల్ తన దాడులను పునఃప్రారంభించడంతో.. గాజా మళ్లీ నెత్తురోడుతోంది. భీకర దాడుల్లో ఇప్పటికే వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్‌కు హమాస్ తీవ్ర హెచ్చరికలు చేసింది. దాడులను ఇలాగే కొనసాగిస్తే, సైన్యం సాయంతో బందీల ను తరలించేందుకు యత్నిస్తే.. వారు శవపేటికల్లో తిరిగొస్తారని తెలిపింది. మ-రోవైపు.. గాజా సిటీలోని కొన్ని ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ స్థానికులకు ఐడీఎఫ్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

"బందీలను సజీవంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. కానీ, ఇజ్రాయెల్ చేపడుతున్న దాడులు వారి ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. సైన్యం సాయంతో బందీలను విడిపించుకోవాలని ప్రయత్నిస్తే.. వారు శవపేటికల్లో తిరిగివస్తారు" అని హమాస్ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు.. గాజాపై టెల్‌అవీవ్ తన దాడులను విస్తృతం చేస్తోంది. గాజా సిటీలోని జీటౌన్, టెల్ అల్-హవా తదితర ప్రాంతాల పౌరులు తమ నివాసాలను ఖాళీ చేయాలని ఆదేశించింది. ఈ ప్రాంతాల నుంచి ఉగ్రమూకలు చేపట్టిన రాకెట్ దాడులకు త్వరలో సమాధానం చెబుతామని తెలిపింది.

**గాజాలో హమాస్‌కు వ్యతిరేకంగా నిరసనలు**

మిగతా 59 మంది బందీలను అప్పగించేవరకు హమాస్‌పై సైనికపరంగా ఒత్తిడి పెంచుతామని నెతన్యాహు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేవరకు, గాజా నుంచి ఇజ్రాయెల్ పూర్తిగా వైదొలిగేవరకు బందీలను విడుదల చేయబోమని హమాస్ చెబుతోంది. ఇటీవల ఇజ్రాయెల్ మరోసారి ప్రారంభించిన దాడుల్లో.. ఇప్పటివరకు దాదాపు 830 మంది మృతి చెందారు. ఈ పరిణామాల నడుమే హమాస్‌కు వ్యతిరేకంగా స్థానికంగా ఆందోళనలు వెల్లువెత్తడం గమనార్హం.

## గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై

# రాష్ట్రాలు చట్టాలు చేయొచ్చు

### లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



దిల్లీ: గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ పై రాష్ట్రాలు చట్టాలు చేయొచ్చని బుధవారం కేంద్రం వెల్లడించింది. అవి రాష్ట్ర పరిధిలోని అంశాలని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వీటికట్టడి కేంద్రం కూడా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నకు ఈ మేరకు బదులిచ్చారు. తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, దీనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తన నైతిక బాధ్యత నుంచి తప్పించుకుంటుందా..? అని మారన్ ఘాటుగా ప్రశ్నించారు. నిషేధం విధించడానికి ప్రభుత్వానికి ఎంత సమయం కావాలని అడిగారు. ఈ ప్రశ్నకు వైష్ణవ్ నుంచి అంతే సూటిగా సమాధానం వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నైతికతను ప్రశ్నించే హక్కు లేదన్నారు. ఈ అంశంపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం నైతిక, చట్టబద్ధ అధికారాన్ని ఇచ్చిందని గుర్తుచేశారు. "దయచేసి సమాఖ్య నిర్మాణాన్ని అర్థం చేసుకోండి" అని సూచనలు చేశారు. రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినా.. తమకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 1410 గేమింగ్ సైట్లను ఇప్పటికే నిషేధించామని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఇటీవల కేంద్రం ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థల పై కొరడా ఝుళిపించి సంగతి తెలిసిందే. అక్రమంగా నిర్వహిస్తోన్న వందల వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. "సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం. ఐటీశాఖ సమన్వయంతో ఆ వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశాం" అని కేంద్రం తెలిపింది. 'సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ గేమింగ్ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించాం. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలి. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి" అని హెచ్చరించింది.

# భారత్‌పై అమెరికా సంస్థ ఆరోపణలు



న్యూఢిల్లీ భారత నిఘా సంస్థ 'రా' పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన 'ది యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడమ్' పేర్కొనడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. అరుదైన సంఘటనలను తప్పుగా చూపించేందుకు ఆ సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తోందని మండిపడింది. అసహనాన్ని వెల్లగక్కుతూ భారత ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలు ఫలించవంటూ దీటుగా బదులిచ్చింది."యూఎస్‌సీఐఆర్ఎఫ్ ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదిక-2025ను చూశాం. రాజకీయ ప్రేరేపిత, పక్షపాత ధోరణిలో మరోసారి తన విశ్లేషణలు చేసింది. అరుదైన సంఘటనలను తప్పుగా చూపుతూ, భారత ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు నిరంతర ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. వీటిని చూస్తుంటే మత స్వేచ్ఛపై ఆ సంస్థకు ఉన్న ఆందోళన కంటే ఉద్దేశపూర్వక అజెండానే ఎక్కువగా కనిపిస్తోంది. నిజానికి.. యూఎస్‌సీఐఆర్ఎఫ్‌పైనే ఆంక్షలు విధించాలి" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

యూఎస్‌సీఐఆర్ఎఫ్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో భారత్‌పై మరోసారి ఆరోపణలు చేసింది. భారత్‌లో మైనార్టీలపై మతపరమైన వేధింపులు పెరిగాయని, దాడులు కూడా ఎక్కువయ్యాయని పేర్కొంది. ఇలా అల్పసంఖ్యాకులు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, మత స్వేచ్ఛ విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను ప్రకటించాలని సూచించింది. సిక్కు వేర్పాటు వాదుల హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణల నేపథ్యంలో భారత నిఘా సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్‌పైనా ఆంక్షలు విధించాలని అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

## 'మా జోలికొస్తే వినాశకర పరిణామాలే'..

### పుతిన్‌కు నాటో చీఫ్ హెచ్చరిక



హాలండ్ : రష్యా ను ఉద్దేశించి నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే తీవ్ర హెచ్చరికలు చేశారు. తమ కూటమిలోని పోలాండ్ లేదా మరేదైనా దేశం జోలికొస్తే వినాశకర పరిణామాలు ఎదు-ర్కోవాల్సి ఉంటుందన్నారు. పుతిన్ అయినా, మరెవరైనా సరే.. తాము ఏదైనా సాధించగలమని అనుకుంటే పొరపాటే అవుతుందన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో అమెరికా- రష్యాల మధ్య సాగుతున్న చర్చల్లో మాస్కోదే పైచేయిగా నిలిచే అవకాశం ఉందనే వార్తల నడుమ రుట్టే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి."పోలాండ్, ఇతర సభ్యదేశాల భద్రతకు నాటో కట్టుబడి ఉంది. మాపై దాడి చేసి తప్పించుకోగలమని ఎవరైనా అనుకుంటే అది తప్పిదమే అవుతుంది. అటువంటి వారిపై పూర్తిస్థాయిలో విరుచుకుపడతాం. మా ప్రతిచర్యతో వినాశకర పరిణామాలు తప్పవు. పుతిన్‌తోపాటు మాపై దాడి చేయాలనే ఉద్దేశం ఉన్న ఇతరులకూ ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా" అని పోలాండ్ పర్యటనలో భాగంగా రుట్టే వ్యాఖ్యానించారు. పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మాట్లాడుతూ.. అమెరికా-రష్యాల చర్చల ఫలితాలు ఏ విధంగా వచ్చినా.. వాటికి సిద్ధంగా ఉండటం ముఖ్యమని చెప్పారు.ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా, అమెరికాల చర్చల్లో పుతిన్‌కు అనుకూల ఫలితం వస్తుందేమోనని ఐరోపా దేశాల్లో ఆందోళన నెలకొని ఉంది. మాస్కో తన సైన్యాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు, రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాంతంలోని ఇతర దేశాలను బెదిరించేందుకు ఇది అవకాశం కల్పిస్తుందేమోనని భావిస్తున్నాయి. ముఖ్యంగా పోలాండ్, ఎస్తోనియా, లిథువేనియా, లాత్వియాలు కలవరపడుతున్నాయి. అయితే.. ఉక్రెయిన్ సమస్యకు పరిష్కారమనేదీ ఇతర దేశాలపై రష్యా దాడులకు దారితీస్తుందని తాను నమ్మడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల తెలిపారు.

# 'నాకు మళ్లీ జన్మనిస్తే తెల్లగా పుడతా '

### వర్ణ వివక్షపై కేరళ సీఎస్ బహిరంగలేఖ



తిరువనంతపురం: రంగులో ఏముంది.. గుణం ముఖ్యమంటారు పెద్దలు. ఆ మాట మనసులో పెట్టుకొని ఉన్నతస్థానాన్ని అధిరోహించారామె. చీఫ్ సెక్రటరీ అయినా ఆమె శరీర రంగు గురించి అన్న మాటలు మాత్రం వెంటాడాయి. చివరకు తన భర్త రంగుతోనూ పోలిక తెస్తూ చేసిన పోస్టులు కంటపడ్డాయి. వీటికి ఆమె బదులు ఇవ్వాలను కున్నారు. ఈ క్రమంలో ఉద్వేగపూరితంగా ఫేస్‌బుక్‌లో ఓ పోస్టు పెట్టారు. ఆమే కేరళ చీఫ్ సెక్రటరీ శారదా మురళీధరన్ శారదా మురళీధరన్ 1990 బ్యాచ్‌కు ఐఏఎస్ అధికారిణి. కొద్దినెలల క్రితమే కేరళ చీఫ్ సెక్రటరీగా నియమితులయ్యారు. తన భర్త తర్వాత ఆ స్థానంలో శారద నియమితులవడం విశేషం. వారిద్దరిని గమనించిన పలువురు రంగు గురించి చేసిన కామెంట్లు ఆమె దృష్టికి వచ్చాయి. "నా రంగును నేను అంగీకరించాల్సి ఉంది. ఈ క్రమంలోనే నేను ఒక పోస్టు చేశాను. ఆ తర్వాత వచ్చిన కామెంట్లతో కాస్త కంగారుకు గురై.. దానిని తొలగించాను. అయితే నేను పేర్కొన్న అంశాలు చర్చించాల్సినవేనని నా శ్రేయాభిలాషులు చెప్పడంతో మళ్లీ తిరిగి షేర్ చేశాను" అని తాను డిలీట్ చేసిన మాటలను తిరిగి పంచుకున్నారు.

"ఒక సీనియర్ అధికారిణిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అంతకుముందు ఆ స్థానంలో ఉన్న భర్తతో పోలికలు తీసుకొచ్చారు. అదేదో సిగ్గుపడాల్సిన విషయం అన్నట్టు.. అది అసలు మంచి కాదన్నట్టు.. నా రంగు గురించి మాట్లాడారు. కానీ నలుపును ఎందుకు అవమానించాలి. అది విశ్వమంతా వ్యాపించి ఉన్న సత్యం. వర్షానికి ముందు కనిపించే వాగ్దానం. సాయంత్రానికి సూచిక.. అసలు అది లేనిదెక్కడ" అంటూ రాసుకొచ్చారు. అలాగే చిన్నతనంలో తాను ఎదుర్కొన్న అనుభవాన్ని వివరించారు. "ఈ రంగు చిన్నప్పుడే నేను పెద్ద మాటలు పలికేలా చేసింది. మళ్లీ నన్ను తన గర్భంలోకి తీసుకెళ్లి తెల్లగా, అందంగా తీసుకురాగలవా అని నాలుగు సంవత్సరాల వయసులో నేను నా తల్లిని అడిగేంతలా. ఆ రంగు ప్రభావం నాపై 50 ఏళ్లపాటు కొనసాగింది. నలుపునకు విలువ లేదనే భావనలో తెలుపు పట్ల ఆకర్షితురాలినయ్యా. దానివల్ల నేను తక్కువ వ్యక్తిగా భావించా. కానీ నా పిల్లలు ఆ వర్ణం అద్భుతమని, అందమైనదని నేను గుర్తించేలా చేశారు" అంటూ వివరించారు.

వ్యక్తిగతంగా తనకు ఎదురైన అనుభవాలను ఇలా బహిరంగంగా పంచుకోవడం పట్ల శారద ను అంతా అభినందిస్తున్నారు. కేరళలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ స్పందిస్తూ.. " ఆమె వెలిబుచ్చిన ప్రతిమాట హృదయాన్ని తాకింది. నా తల్లి కూడా నల్లటి ఛాయను కలిగిఉండేది. ఇది చర్చించాల్సిన అంశం" అని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇక శారద విషయాని కొస్తే.. ఆమె గతంలో పలు కీలక హోదాల్లో విధులు నిర్వర్తించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ డైరెక్టర్ జనరల్‌గా, నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్‌లో సీఓఓగా, కుదుంబశ్రీ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కేరళ చరిత్రలో తొలిసారి భర్త నుంచి ఆమె చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో ఆ నియామకం అందరి దృష్టిని ఆకర్షించింది.

## బెట్టింగ్ యాప్ వ్యవహారంలో

# మాజీ సీఎం ఇంట్లో సీబీఐ సోదాలు



రాయ్‌పుర్: ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌పై కేసుల ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించి ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరపగా.. తాజాగా బెట్టింగ్ యాప్ వ్యవహారంలో సీబీఐ దాడులు నిర్వహిస్తోంది. రాయ్‌పుర్, భిలాయిలోని ఆయన నివాసాల్లో సీబీఐ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. బఘేల్ కు అత్యంత సన్నిహితుడైన ఓ సీనియర్ పోలీసు అధికారి ఇంట్లోనూ ఈ దాడులు జరుగుతున్నాయి. మహదేవ్ బెట్టింగ్ యాప్ వ్యవహారానికి సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.6000 కోట్ల విలువైన ఈ మహదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారంలో ఇప్పటికే బఘేల్‌పై రాష్ట్ర ఆర్థికనేరాల విభాగం కేసు నమోదు చేసింది.ద

# భారత్ తరహాలో అమెరికా ఎన్నికలు

### అమెరికా వ్యవస్థ ప్రక్షాళన లక్ష్యంగా ట్రంప్ వేగవంత నిర్ణయాలు - మన ఎన్నికల ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని ప్రకటన

### ఇకపై ఓటర్లు తమ అమెరికా పౌరసత్వాన్ని రుజువు గా చూపాలి

### - నిజమైన విజేతను నిర్ణయించడానికి ఈ మార్పులు అత్యంత అవసరం



వాషింగ్టన్ అగ్రరాజ్యం అధ్యక్షుడిగా పదవి చేపట్టి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా వ్యవస్థ ప్రక్షాళన లక్ష్యంగా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు చేయడానికి సిద్ధమయ్యారు. ఇక నుంచి ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు (ఓటర్ ఐడి ప్రూఫ్) చూపడం తప్పనిసరి చేస్తూ.. ట్రంప్ మంగళవారం (అమెరికా కాలమానం ప్రకారం) ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇండియా, బ్రెజిల్ వంటి దేశాలను ఉదాహరణగా చూపించి అక్కడ ఈ ప్రక్రియలో ఎన్నికలు నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు."స్వయంకృషి ఆధారంగా మనం ఇతరులకు మార్గదర్శకంగా ఉన్నప్పటికీ, ఆధునిక, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఎన్నికల ప్రక్రియలో అనుసరిస్తున్న ప్రాథమిక నిబంధనలను మనం అమలు చేయడంలో విఫలమయ్యాం. ఉదాహరణకు.. భారత్, బ్రెజిల్ వంటి దేశాలు ఓటర్ల గుర్తింపును బయోమెట్రిక్ డేటాబేస్‌తో అనుసంధానిస్తున్నాయి. కానీ, మనం స్వీయ ధ్రువీకరణపై ఆధారపడుతున్నాం. అలాగే, జర్మనీ, కెనడా వంటి దేశాలు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని అనుసరిస్తున్నా.. మన ఎన్నికల ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయి" అని ట్రంప్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఇకపై ఓటర్లు తమ అమెరికా పౌరసత్వాన్ని రుజువుగా చూపించాల్సి ఉంటుంది. అంటే, ఓటర్లు తమ యూఎస్ పాస్‌పోర్ట్ లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని చూపించి తమ పౌరసత్వం నిర్ధారించాలి. అదేవిధంగా.. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు మాత్రమే విరాళాలు ఇవ్వాలని, మరింత కఠిన నిబంధనలు తీసుకురావాలని ట్రంప్ నిర్ణయించారు. ఈ కొత్త నియమాలు ప్రకారం.. మెయిల్ ద్వారా వచ్చిన ఓట్లను ఎన్నికల రోజు నాటికి మాత్రమే లెక్కించాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో ఎన్నికల రోజు తర్వాత వచ్చిన ఓట్లను కూడా అంగీకరిస్తున్నారు.

ఇందుకు సంబంధించి ట్రంప్ గతంలో మాట్లాడుతూ.. "మోసాలు లేకుండా, సూటిగా, న్యాయపరమైన ఎన్నికలు నిర్వహించడం మన బాధ్యత. నిజమైన విజేతను నిర్ణయించడానికి ఈ మార్పులు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాత ట్రంప్ ఎన్నికల విధానంపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు.ట్రంప్ ఎన్నికల నిర్ణయంపై రిపబ్లికన్ చట్టసభ సభ్యులు మద్దతు తెలిపారు. ఇది ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుందని వారు అభిప్రాయపడారు. జార్జియా విదేశాంగ కార్యదర్శి బ్రాడ్ రాఫెన్స్‌పెర్గర్ ఈ ఉత్తర్వు ద్వారా అమెరికా పౌరులు మాత్రమే దేశంలో జరిగే ఎన్నికల ఫలితాలను నిర్ణయించేందుకు అవకాశం ఇస్తుందని తెలిపారు. మరోవైపు డెమొక్రాట్లు ఈ ఉత్తర్వులను వ్యతిరేకించారు. వారు ఈ మార్పు వల్ల కొంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతారని పేర్కొన్నారు. 2023లో జరిగే నివేదిక ప్రకారం.. అర్హత కలిగిన అమెరికా పౌరులలో తొమ్మిది శాతం మందికి పౌరసత్వ రుజువు లేదని వెల్లడించారు. మరోవైపు 18 రాష్ట్రాలలో.. ఎన్నికల రోజు తర్వాత వచ్చిన మెయిల్ ఓట్లను అంగీకరిస్తున్నాయి. ట్రంప్ ఈ విధానాన్ని ఇకపై రద్దు చేయాలని నిర్ణయించారు. కొలరాడో డెమొక్రటిక్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ జెనా గ్రిస్వోల్డ్ ఈ ఉత్తర్వును చట్టవిరుద్ధమైనదిగా అభివర్ణిస్తూ.. ఇది ఓటర్ల సంఖ్యను తగ్గించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు.



# కరుగుతున్న కాశ్మీరం

## నీరుగారుతున్న హిమ శిఖరాలు
## అందాలు ఆవిరవుతున్నయని ఆందోళన

**భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్ను కాపాడే కండీషన్లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. ఫలితంగా పెద్ద ప్రమాదమే ముంచుకురానుంది. ప్రాణాధారంగా ఉన్న హిమాలయాలే ప్రాణాలు తీసేలా మారనున్నాయి. అసలు ఎందుకీ పరిస్థితి వచ్చింది..? కశ్మీర్కు వచ్చిన ఈ కొత్త కష్టం ఏంటీ..?**

ఇప్పటి వరకూ కశ్మీర్ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చు.

**సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరుగుతున్న మంచు :** అవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర రోడ్లు :** హిమాలయాల్లో అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.

**అభివృద్ధి పేరుతో భారీగా మౌలిక సదుపాయాల నిర్మాణం :** అయితే, భూమిపై నానాటికీ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ వల్ల ఈ శాశ్వత మంచు నెమ్మదిగా కరిగిపోవడం ప్రారంభమైంది. అందులోనూ, ఇటీవల జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, ఆ ప్రాంతంలో అభివృద్ధి పేరుతో చాలా మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నారు. రోడ్లు, టన్నెల్స్, భారీ వంతెనలు, భవనాలు, పవర్ ప్రాజెక్ట వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో.. ఆ ప్రాంతంలో ఉన్న అటవి సామర్థ్యం చాలా వరకూ నాశనం అవుతుందనే అభిప్రాయాలు కూడా లేకపోలేదు. ఇక, ఇప్పటికే ఉన్న భూతాపం%ౌ% అభివృద్ధి పేరుతో జరుగుతున్న డీఫారెస్టేషన్ జమ్మూ కశ్మీర్ను ఆపదలో పడేస్తోంది.

**శాశ్వత మంచులో చాలా టన్నుల సేంద్రీయ కార్బన్ :** హిమాలయాల్లో పేరుకుపోయిన ఈ శాశ్వత మంచులో చాలా టన్నుల సేంద్రీయ కార్బన్ కూడా నిల్వ అయి ఉంటుంది. అయితే, అక్కడ పెరుగుతున్న పరిస్థితుల మార్పు వల్ల హిమాలయాల్లో వేడి పెరిగి, అవి కరుగుతున్నప్పుడు, మంచులో నిల్వ ఉన్న కార్బన్ పర్యావరణంలోకి విడుదల అవుతుంది. అయితే, ఈ కార్బన్.. చాలా బలమైన గ్రీన్హౌస్ గ్యాస్.. వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే మీథేన్ రూపంలో కూడా ఉంటుంది. కాబట్టి, హిమాలయాల్లో మంచు కరుగుతున్న కొద్దీ ఈ కాలుష్య కారకాలన్నీ బయటపడతాయి. అందుకే, హిమాలయాల్లో శాశ్వతంగా ఉన్న మంచు ఇలా కరిగిపోతూ ఉండటం చాలా ఆందోళన కలిగిస్తుంది. "రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్: సొసైటీ అండ్ ఎన్విరాన్మెంట్"లో ప్రచురించిన కొత్త అధ్యయనం దీనికి సంబంధించి విస్మయానికి గురిచేసే వివరాలను వెల్లడించింది. కశ్మీర్ యూనివర్సిటీ, %××ు%-బాంబే పరిశోధకుల అధ్యయనంలో ఈ అంశాలను గుర్తించారు.

### 'రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్: సొసైటీ అండ్ ఎన్విరాన్మెంట్' స్టడీ



ఈ తాజా అధ్యయనం ప్రకారం, జమ్మూ కశ్మీర్-లడఖ్లోని మొత్తం భౌగోళిక ప్రాంతంలో 64.8% శాశ్వత మంచు ఆవరించి ఉంది. ఇందులో, 26.7% ఎప్పుడూ శాశ్వత మంచు కింద నేల గడ్డకట్టుకొని ఉంటుంది. అలాగే, 23.8% నిరంతరాయంగా కరుగుతూ గడ్డకడుతూ ఉంటుంది. అంటే, ఇందులో సగానికి పైగా నేల గడ్డకట్టి ఉంటుంది. ఇక, 14.3% అప్పుడప్పుడు ఘనీభవిస్తూ.. అడపాదడపా పాచెస్లా మారుతుంది. అయితే, ప్రాంతాల వారీగా, లడఖ్ పీఠభూమిలో అత్యధిక విస్తీర్ణంలో 87% శాశ్వత మంచు ఉంటుంది. అలాగే, జమ్మూ, షిగర్ లోయ, సివాలిక్ల పర్వత మైదానాలలో ఇలాంటి శాశ్వత మంచు ఉండదు. అయితే, శాశ్వత మంచు ఉన్న ప్రాంతాల్లో ఘనీభవించిన భూమి నిదానంగా కరిగిపోతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. దీని వల్ల కశ్మీర్, లడఖ్లోని మంచు పర్వాతాలు.. ఘనీభవించిన నేల కుంగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**మొత్తం భౌగోళిక ప్రాంతంలో 64.8% శాశ్వత మంచు :** యితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్లను విశ్లేషించారు.

### జమ్మూ కశ్మీర్లో 332 ప్రో-గ్లాసియల్ సరస్సులు



ప్రకృతిని ఎంత కాపాడితే ఆపదలు అంత దూరంగా ఉంటాయి. కానీ, పెరుగుతున్న భూతాపం దానికి విరుద్ధంగా ఉంది. అయితే, ఇందులో నష్టపోయేది మనమే అని పరిశోధకులు చెబుతున్నారు. నష్టాన్ని ఎదుర్కొనే మార్గాలు కూడా సూచిస్తున్నారు. ఇప్పుడు, జరిగిన నష్టాన్ని గురించి ఆలోచించడం కంటే.. రాబోయే కష్టాన్ని తప్పించడం ఎలా అన్నదే గుర్తించాలి. లేకపోతే, దేశ రక్షణ నుండీ దేశ ప్రజల పరిరక్షణ వరకూ ఆపదలో పడే అవకాశం ఉంది. ఇండియన్ హిమాలయన్ ఆర్క్లో ఉన్న వేల కొద్దీ హిమనదీయ సరస్సుల్లో ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల కలిగే నష్టాలు భారీగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జమ్మూ కశ్మీర్లోనే ఇలాంటి 332 ప్రో-గ్లాసియల్ సరస్సులను గుర్తించారు పరిశోధకులు.

**టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరణ :** ఈ విస్తృతమైన డేటాసెట్ ఆధారంగా.. ఘనీభవించిన ఉష్ణోగ్రతలు, ఘనీభవన పరిస్థితులు లేని ప్రాంతాలు, అడపాదడపా ఘనిభవించే ప్రాంతాలను గుర్తించారు. కాగా.. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాత%ొ% ఇప్పటి వరకూ కశ్మీర్లో శాశ్వత మంచు క్షీణిస్తున్న విషయాన్ని ఎవ్వరూ పట్టించుకోలేదని అర్థం అయ్యింది. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి పరిశోధనలు నిర్వహించలేదు. ఇక, ఉత్తరాఖండ్లో దీనికి సంబంధించిన కొన్ని స్టడీలు జరిగినప్పటికీ.. శాశ్వత మంచు క్షీణతతో సంబంధం ఉన్న ప్రమాదాలను అర్థం చేసుకోవడానికి కావాల్సిన పరిశోధనలు చేయలేదు.

**భూ వినియోగంలో మార్పు, పెరిగిన వైల్డ్ ఫైర్ :** సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**ఇతర నీటి వనరుల వ్యాప్తి 33% పెరిగిందన్న డేటా :** వాటిలో 65 సరస్సులు నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్బస్ట్ ఫ్లడ్-%+ూఖీ% ప్రమాదాలను కలిగి ఉన్నట్లు గుర్తించారు. అంటే, కరిగే మంచు నుండి నీరు సహజ వనరుల్లో చేరినప్పుడు ప్రో-గ్లాసియల్ సరస్సు ఏర్పడుతుంది. ఇలా, 2011-2024 మధ్య, హిమాలయాల్లోని మంచుకరిగి ఏర్పడిన సరస్సులు.. ఇతర నీటి వనరుల వ్యాప్తి 33% పెరిగిందని సెంట్రల్ వాటర్ కమిషన్ గత సంవత్సరం నివేదించింది. ఇక, నిటారుగా ఉన్న హిమనీ నదీయ ప్రకృతి దృశ్యాలు ఉన్న ప్రదేశాల్లో.. వేగంగా కదిలే మంచు కొన్నిసార్లు లోపల ఉన్న మంచు శిలలను తుడిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితి శాశ్వత మంచును మరింత దిగజారుస్తుంది. ఫిబ్రవరి 2021లో ఉత్తరాఖండ్లోని చమోలిలో జరిగిన రాకీస్ హిమపాతం దీనికి ఒక ఉదాహరణగా ఉంది.

**శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు :** %ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్బస్ట్ ఫ్లడ్ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.

**కశ్మీర్, లడఖ్లో మౌలిక సదుపాయాలకు ప్రమాదం :** కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.


**జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులు :** ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్బస్ట్ ఫ్లడ్కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్బస్ట్ ఫ్లడ్లు ప్రధానంగా నేపాల్లో సంభవించేవి. అయితే, కేదార్నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.

**లడఖ్లోని మిలటరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్కి ప్రమాదం :** అయితే, రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్లోని మిలటరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.

**ఉపగ్రహ రిమోట్ సెన్సింగ్పై ఆధారపడి అధ్యయనాలు :** ఇప్పుడున్న పరిస్థితుల్లో.. ఎప్పటికప్పుడు భూ ఉపరితల ఉష్ణోగ్రతలను పర్యవేక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకూ ఉపగ్రహ రిమోట్ సెన్సింగ్పై ఆధారపడి అధ్యయనాలు జరుగుతున్నాయి.. అయితే, ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం ఇన్సిటు పర్యవేక్షణ లేదు. కాబట్టి, ఒకే క్యాచ్మెంట్ ప్రాంతాల్లో డేటా లాగర్లను మోహరించడం వల్ల ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులను మరింత ఖచ్చితంగా ట్రాక్ చేయడానికి వీలు కలుగుతుంది.

**మంచు పర్యవేక్షణలో మరింత ఖచ్చితమైన సమాచారం :** డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

### ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం



నిపుణుల అభిప్రాయం ప్రకారం, కశ్మీర్ ప్రాంతంలో శాశ్వత మంచు క్షీణతకు ప్రధాన కారణం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం వల్లనే అని తెలుస్తోంది. కశ్మీర్ విశ్వవిద్యాలయంలోని భౌగోళిక, విపత్తు నిర్వహణ విభాగం అభిప్రాయం ప్రకారం.. ఇక్కడ శాశ్వత మంచు కరిగిపోతూ ఉండటానికి సహజ కారణాలతో పాటు, మానవ కారకాలు కూడా ప్రభావం చూపిచాయని తెలుస్తోంది. ముఖ్యంగా, జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. అభివృద్ధి పేరుతో జరుగుతున్న అటవీ నిర్మూలన, భూ వినియోగంలో మార్పు, పెరిగిన వైల్డ్ ఫైర్ వంటి కార్యకలాపాలు శాశ్వత మంచుతో కప్పబడిన నేల స్థిరత్వంపై తీవ్ర ప్రభావాన్ని చూపినట్లు అర్థమవుతుంది.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
గురువారం
27 మార్చి 2025


# సూర్య సినిమా

# మెగాస్టార్, అనిల్ రావిపూడి లాక్డ్ & లోడెడ్

## మోహన్ లాల్ కు1000 కోట్లు



మోహన్ లాల్ హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకర గుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "1000 కోట్లు గతంలో "100 కోట్లు"వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం "1000 కోట్లు" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుత ఈ చిత్రంఅన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ" మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మరో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్ లాల్‌కు వాయిస్ ఓవర్ ఇస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్ ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఏప్రిల్‌లో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. ఈ చిత్రం డెఫినెట్‌గా విజయం సాధించి మోహన్ లాల్ వరల్డ్ వైడ్ గా 1000 కోట్లు సాధించే హీరోగా నిలబడాలని మేము కోరుకుంటున్నాము అని అన్నారు.

## రెట్టింపు వినోదంగా 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక ఇప్పుడు 'మ్యాడ్ స్క్వేర్'పై అంచనాలను మరో స్థాయికి



తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్ లో 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నామని ట్రైలర్‌తో మరోసారి రుజువైంది. ట్రైలర్‌ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్‌లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, "సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు. టికెట్ కొని థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరూ తాము పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని భావిస్తారు" అన్నారు.

## ఏప్రిల్ 11న 'సోదరా'



వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండి తెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ '' సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది' అన్నారు.

## 'శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్' ఉగాది పురస్కారాలు

ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది ఉగాది పురస్కారాల కార్యక్రమానికి సన్నద్ధమవుతోంది. ఈ నెల 30వ తేదీ న చెన్నై రాయపేట లోని మ్యూజిక్ అకాడెమీలో ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమ వివరాలు హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ – చెన్నై మహానగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలకు పైగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. ఈ ఏడాది ఈ నెల 30వ తేదీన సాయంత్రం 4.29 నిమిషాల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ ఏడాది హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, సాక్షి వైద్యకు



బుట్టబొమ్మ అవార్డ్ ఇవ్వబోతున్నాం, అలాగే హీరో దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కు బాపు రమణ పురస్కారం అందించనున్నాం. అలాగే ఉత్తమ సంచలన చిత్రంగా పుష్ప 2, ఉత్తమ చిత్రంగా హనుమాన్, ఉత్తమ నటులుగా ప్రభాస్, అల్లు అర్జున్, ఉత్తమ నటీమణులుగా ఇంద్రజ, నివేదా థామస్..ఇలా పలు విభాగాల్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న గొప్ప తెలుగు సినిమాలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఉగాది పురస్కారాలు ఇవ్వబోతున్నాం. ఈ ఏడాది కూడా మా ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

'సంక్రాంతికి వస్తున్నాం'తో మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన నెక్స్ట్ బిగ్ స్క్రీన్ షో కోసం రెడీ అవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవితో కొలాబరేట్ అవుతున్నారు. తన అద్భుతమైన కామిక్ టైమింగ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు పేరుపొందిన అనిల్ రావిపూడి, కామెడీ, ఎమోషన్, యాక్షన్‌ను బ్లెండ్ చేసే స్క్రిప్ట్‌తో చిరంజీవిని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పాత్రలో ప్రజెంట్ చేయనున్నారు. ప్రతిష్టాత్మక షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి సాహు గారపాటి నిర్మించే ఈ చిత్రం పండగ వైబ్స్, ఎమోషన్స్, అనిల్ రావిపూడి ట్రేడ్‌మార్క్ వినోదంతో ఈ చిత్రం హెల్తీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఉండనుంది. చిరుఅనిల్ కోసం అంతా లాక్, లోడ్ అయ్యింది. అనిల్ రావిపూడి చిరంజీవికి ఫైనల్ నరేషన్ వినిపించారు. స్క్రిప్ట్‌తో థ్రిల్ అయ్యారు మెగాస్టార్. వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మెగాస్టార్ ఆశీస్సులు లభించడంతో, ఈ చిత్ర బృందం ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో వర్క్ చేస్తోంది, గ్రాండ్ లాంచ్ కు ముందే మిగిలిన నటీనటులు, సిబ్బందిని ఖరారు చేయనున్నారు. ఈ చిత్రానికి ప్లే ఫుల్ ట్విస్ట్ ని జోడిస్తూ, చిరంజీవి శంకర్ వరప్రసాద్ పాత్రను పోషిస్తున్నారు. మెగాస్టార్ అసలు పేరు కొణిదెల శివ శంకర వరప్రసాద్. చిరంజీవి పూర్తి స్థాయి కామెడీ అవతార్ లో కనిపిస్తారు, తన ఎఫర్ట్ లెస్ చార్మ్ తో అలరించబోతున్నారు. అనిల్ రావిపూడి, చిరంజీవిల కాంబో ఎంటర్ టైన్మెంట్‌ని రీడిఫైన్ చేయనుంది. ఎప్పటికీ గుర్తుండిపోయే నవ్వుల వినోదాన్ని అందిస్తుంది. ఈ మెగా ఎంటర్ టైనర్ కి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.





## శ్రీలీల సెట్ అవుద్దా...?

**పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్‌తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది.**

ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది. ఐతే శ్రీలీలతో కలిసి డ్యాన్స్ చేయాలంటే హీరోలు కాస్త కష్టపడాల్సి వస్తున్నా కూడా అమ్మడు మాత్రం తన ఫ్యాన్స్ ని అలరించేందుకు అదరగొట్టేస్తుంది. బోల్డ్ ట్రీట్ రాబిన్ హుడ్ వైబ్ చూస్తుంటే శ్రీలీల ఖాతాలో ఒక హిట్ పడేలా ఉంది. ఇక వీటితో పాటుగా పవర్ స్టార్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉండనే ఉంది. సో అమ్మడు మళ్లీ తన స్టార్ మేనియా కొనసాగించాలని చూస్తుంది. శ్రీలీల తప్పకుండా మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చేలా ఉంది. స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాలతో కూడా శ్రీలీల ఆకట్టుకుంటుంది. రాబిన్ హుడ్, మాస్ జాతర ఇలా టాలీవుడ్ లో మళ్లీ తన పంథా కొనసాగించాలని చూస్తుంది.

## 'ది ప్యారడైజ్' వన్ ఇయర్ టు గో ఇండియన్ సినిమా విట్నెస్ ది మ్యాడ్నెస్

నేచురల్ స్టార్ నాని ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ ది ప్యారడైజ్- రా స్టేట్‌మెంట్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్రిప్పింగ్ టీజర్ అందరి దృష్టిని ఆకర్షించి రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ సంపాదించి, తెలుగు సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిధిని రీడిఫైన్ చేసింది. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సెకండ్ కొలాబరేషన్ ని సూచిస్తుంది. మార్చి 26, 2026న సరిగ్గా 365 రోజుల్లో ది ప్యారడైజ్ తెరపైకి రానుంది. భార తీయ సినిమా ఈ మ్యాడ్నెస్‌ను చూడటానికి సరిగ్గా ఏడాది వుంది. కౌంట్‌డౌన్‌ను గుర్తుచేసుకోవడానికి, పేలుళ్లు, వార్ బ్యాక్ డ్రాప్ లో తుపాకీని పట్టుకుని వున్న పవర్ ఫుల్ కొత్త లుక్‌లో నానిని ప్రజెంట్ చేసే ఇంటెన్స్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఇంటెన్స్ పోస్టర్ యాక్షన్-ప్యాక్డ్ జర్నీని సూచిస్తుంది. హైదరాబాద్ హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ సెట్ చేయబడిన ది ప్యారడైజ్ నానిని మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేయనుంది.



## రాబిన్‌హుడ్ భీష్మ కంటే అద్భుతమైన ఎంటర్‌టైనర్- నితిన్

హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రాబిన్ హుడ్ ఫైనల్ కాఫీ చూసాము. చాలా హ్యాపీగా ఉన్నాము. సినిమా చేసినప్పుడు ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నానో, చూసుకున్నప్పుడు కూడా అంతే కాన్ఫిడెంట్ గా అనిపించింది. వెంకీ నా కాంబినేషన్లో వచ్చిన భీష్మ కంటే ఈ సినిమా చాలా బాగుండబోతుంది. మార్చి 28న సినిమా రిలీజ్ అవుతుంది. కచ్చితంగా ఆడియన్స్ అందరికీ సినిమా నచ్చుతుందని నమ్మకం ఉంది. ఆడియన్స్ రెస్పాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను' అన్నారు.



## రేడియో మిర్చిలో "సంతాన ప్రాప్తిరస్తు" లిరికల్ సాంగ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ ఇప్పటికే హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటుండగా… తాజాగా ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్ గా బిగిన్ అయ్యాయి. ఈ సినిమా నుంచి 'నాలో ఏదో..' లిరికల్ సాంగ్ ను రేడియో మిర్చిలో లాంఛ్ చేశారు. 'నాలో ఏదో..' పాటకు మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ ట్యూన్ ఇవ్వగా.. శ్రీజో క్యాచీ లిరిక్స్ అందించారు. సింగర్స్ దినకర్ కల్వల, అదితి భావరాజు ఆకట్టుకునేలా పాడారు. 'నాలో ఏదో..' పాట ఎలా ఉందో



చూస్తే – ' నాలో ఏదో మొదలైందని, నీతో చెలిమే రుజువైందని, కనులే చెబితే మనసే వినదా, నిజమే అనదా…' అంటూ సాగుతుందీ పాట. హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరిపై లవ్ సాంగ్ గా ఈ పాటను చిత్రీకరించారు. రేడియో మిర్చిలో జరిగిన 'నాలో ఏదో..' సాంగ్ లాంఛ్ కార్యక్రమంలో హీరో విక్రాంత్, ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ సంజీవ్ రెడ్డి, లిరిసిస్ట్ శ్రీజో, సింగర్ అదితి భావరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరిసిస్ట్ శ్రీజో మాట్లాడుతూ – 'నాలో ఏదో..' సాంగ్ హీరో హీరోయిన్స్ లవ్ జర్నీని, వాళ్ల ఎమోషన్స్ ను చూపిస్తుంది. ఈ సినిమా చేసేప్పుడే మా డైరెక్టర్ ప్రొడ్యూసర్స్ లిరిక్స్ గురించి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. పాటలోని సాహిత్యం అందంగా, క్లుప్తంగా ఉండాలని చెప్పారు. 'నాలో ఏదో..' సాంగ్ కు సునీల్ కశ్యప్ మంచి ట్యూన్ ఇచ్చారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**